గోలకొండ పత్రిక

103526

ప్రతి బుధవారమున ఆదివారమున ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2155

సంపుటము ౧ { ప్రథమ సంవత్సర భాద్రపద బ॥ ౧౧ బుధవారము. (౨౯ సెప్టెంబరు ౧౯౨౬) } సంచిక ౩౭

హిందూమతము

(౧)

ప్రస్తుతము మనలో హిందూజనులకు ధర్మము గూర్చిన జ్ఞానము చాల తక్కువయనియే చెప్పవచ్చును. ముసల్మానులును, క్రైస్తవులును తమ మత ధర్మ గ్రంథములను పఠించి వానిని నమ్ముచున్నారు. అందుచే వారికి తమ ధర్మము గూర్చిన ముఖ్యసూత్రములయినను తెలిసికొనుచున్నవి. వారు తమ మతమును ప్రేమించుచున్నారు. మతరక్షణకై వారు ఏకమగుచున్నారు. ముసల్మానులలో నూటికి ౭౫ గురు ఖురాను పవిత్ర గ్రంథము చదివినవారు కనుపడెదరు. వారికి తమ మతము యొక్క ముఖ్య సూత్రములు తెలియును. కాని మనలో నూటికి ౹౦ గురయినను మత విషయములగూర్చి జ్ఞానము గలవారలుండరు. వారి పూర్వులు హిందువులగుటచే వారుకూడ హిందువులై యున్నారు. వీరి మత ధర్మముగూర్చి తెలిసికొనుటకైనను ప్రయత్నింపరు. దీనికి రెండు కారణములు గలవు. ఒకటి మనలో పూర్వమునుండి కొన్ని ఆచారము లాచరణయందున్నవి. మనము మూఢభక్తివలన వానినే ధర్మమని తలంచుచున్నాము. అందుచే హిందూజనులు ధర్మగ్రంథములు చదువుటకై పరిశ్రమ చేయరు. కాన వారికి ధర్మమన నేమియో బోధపడకున్నది. రెండవది మన ధర్మగ్రంథములన్నియు సంస్కృత భాషయందున్నవి. ఆభాషరానందున వానిని పఠించుటకు వీలు కలుగుట లేదు. ఆర్యసమాజమువారును, ఇతరులును వానిని దేశభాషలలోనికి తర్జుమాచేసి యున్నారు. వానివలన విద్యార్థులు లాభము పొందుచున్నారు. కాని ఆ భాషాంతరీకరణములు వారి వారి సాంప్రదాయముల ననుసరించి యుండుటచే అందఱు లాభము పొందుటలేదు. కనుక హిందువులలోని అన్ని సాంప్రదాయముల వారికిని, అన్ని వర్ణముల వారికిని, అనుకూలపడునట్టి మత గ్రంథమావశ్యకమయి యున్నది. ఈ వ్యాసములయందు హిందూ ధర్మముగూర్చిన ముఖ్యసూత్రములు విశదపఱచెదను. వీనివలన హిందూ ధర్మముగూర్చి సంపూర్ణ జ్ఞానము కలుగకపోయినను ముఖ్యవిషయములయినను ప్రాప్తమగునని నా ఆశయము.

ధర్మము

ధర్మమనగా నేమి? ఇహలోకమునందును, పరలోకమునందును, సుఖము లభించునట్టిదియే ధర్మము. ఏ కర్మముల వలన మనకు సౌఖ్యము కలుగునో, ఎట్టి పనుల వలన ఇతరులకు కూడ సుఖము లభించునో, అవి యన్నియు ధర్మములో చేరియున్నవి. ధార్మికుని లక్షణము లివి. మనువు ధైర్యము గలవాడును, విషయములందు తగులుకొనని వాడును, ఇతరుల ద్రవ్యమును మన్నుతో సమానముగ దలంచువాడును, అంతర్బాహ్యములందును శుచిగా నుండువాడును, ఇంద్రియ నిగ్రహము గలవాడును, వివేకశీలుడును, విద్యావంతుడును, సత్యవాదియు సత్కార్యశీలుడును, క్రోధము లేనివాడును, ధార్మికుడని చెప్పియున్నాడు. ఈ విషయము లాచరించిన మనుజుడు తాను సుఖము నొందగలుగుటయే గాక ఇతరులకు కూడ సుఖము కలిగింపజాలును. ఇతరులం దానికి సుఖము కలిగింప జాలరు. ఈ లోకమునందు చేయు ధర్మకార్యములు, వానితోబాటు ఈ లోకమున నుండుటయే గాక పరలోకమునందును కూడ నుండును. అన్నియు విడిచిపోవును కాని పాపపుణ్యములే వెంటనంటి యుండును. మనుజుడు చనిపోయిన కాని బంధువులు శవమును శ్మశానమునకు గొనిపోయి దహించి గృహమునకు మరలి వత్తురు కాని ధర్మమే వానివెంట పోవును.

కనుక ధర్మము ఏది వలన, అధర్మముగా నడచువాడు వృద్ధిపొందుచుండును, కాని అదియే నాశనమునకు కారణమగును. మనుజుడు మొదట అధర్మముగ నడచుటచే నిదియే సౌఖ్యప్రదమని తలంచునదియు, శత్రువుల జయించును కాని తద్వారా నాశనము నొందునదియు మనువు వ్రాసి యున్నాడు. అందుచే మొదట ధర్మరక్షణము చేయవలయును. ధర్మమును నాశనము చేసినవానిని ధర్మము నాశనము చేయును. ధర్మమును రక్షించువానిని ధర్మము రక్షించును. అందువలన వ్యాస మహర్షి మహాభారతమునందు ధర్మమె మిన్నయని చెప్పియున్నాడు. కామము

చేతనయినను, భయము లోభముచే నయినను, లేక ప్రాణము పోవునదైనను, ధర్మము విడువరాదనియు, ప్రాణి యుద్ధమున ఏలయన ధర్మము నిత్యము సుఖ దుఃఖములు క్షణభంగురములు. ధర్మముతో సంబంధము గల ఆత్మ నిత్యము. అందుచే ఏ స్థితియందైనను ధర్మమును విడువరాదు.

భగవద్గీతయందు శ్రీకృష్ణ భగవానుడు తన ధర్మము చాల మంచిది కాకున్నను, ఇతరుల మతము చాల మేలైనదయినను, ఇతరుల మతము స్వీకరింపరాదనియు, తన ధర్మమునందే మరణించుట శ్రేయస్కరమనియు చెప్పియున్నాడు. కనుక మనుజునికి, తన ధర్మరక్షణము పరమ కర్తవ్యము. మనుజులకు పశువులకు గల భేదమేమి? పరమేశ్వరుడు మనుష్య కోటికి ధర్మాధర్మ జ్ఞానము ప్రసాదించియున్నాడు. పశువులకట్టి ధర్మజ్ఞానము లేదు. పశువులకును, మనుజులకును ఆహారము, నిద్ర, మైథునము మొదలగునవి సమానములే. కాని మనుజులకు ధర్మమనునది యొకటి హెచ్చుగలదు. కాన ధర్మము లేనివాడు పశువుతో సమానుడు.

…ఇహపరలోకములు రెంటికిని ధర్మము ఆవశ్యకమని తేలుచున్నది. కొందఱు తాము మిక్కిలి ధనవంతులమని యనుకొందురు. ఇట్లు తలంచి యుండుట … ఏలయన మన జీవితము క్షణభంగురము … … మను గొనిపోవునో మనకు తెలియును. ఇవియే మనము సంపాదించిన ధనము, భవనము, ఆస్తి మొదలగునవి యిట్టివే. ఇవి యన్నియు విడిచిపోవునవియే. కాని మనుజుడు జీవించి యుండునప్పుడును, మరణించిన పిదపను వెంటనుండునది ఒక్క ధర్మమే కనుక బాల్యమునందే దీనిని అభ్యాసము చేయవలయును మృత్యువు ధర్మమువలన విడిచి లేదని వానిని గొనిపోవుట కొంత వ్యవధి కల్పించి అట్టి నిశ్చయము తనతోబాటు వేసుకొనును. అందుచేత ఎల్లప్పుడును ధర్మాచరణ శుభప్రదము. గం. రా.

విశేషములు

చైనా: కృష్ణ జన్మస్థానము

ప్రపంచములో యితరదేశములకన్న యిప్పటి చైనా జైళ్లు మిక్కిలి సౌఖ్యప్రదములు. ఏనలో ఖైదీల సౌకర్యార్థము గ్రంథాలయములు, పత్రికా పఠన మందిరములు, ఆటపాటలకు తగిన విశాల మైదానము లు, తీర్థ ప్రసిద్ధములగు విద్యాపనములు, ఖైదీల విహారార్థము తోటూదకోటలు, ఆరోగ్య ప్రమాణానికి పుష్టికరమగు పదార్థములు భుజించుటకు కల్పించును. మొత్తముమీద ఖైదీలు సుఖముగా కాలముగడుపు చుందురు. మనదేశమందలి జైళ్లు పాశ్చాత్య గృహముల కన్న అమెరికాయందలి సాహుకారులకన్న చైనాయం దెట్లు సౌఖ్యప్రదముగా నుండును. అదృష్టవశమున జైలు చేరు నాడోల్లు.

కృత్రిమ మాంసము

ఇంగ్లాండునందు కొందరు శాస్త్రవేత్తలు ప్రత్తి గింజలు మరికొన్ని రసాయనిక పదార్థముల మిశ్రమము చే కృత్రిమమాంసము తయారుచేయుటకు ప్రయత్నించు చున్నారు. కృషిఫలవంతమైన శాకాహారులు గామారినను అహింసావ్రతము చెడకుండయుండును. అట్లైనను మానవుని ఆహారమునకు జంతువులు బలి కాకుండ నుండవచ్చును.

మర్కట సంగీతశాల

వ్యాటిసినగరమందుగల ఫార్మ్సొధియాయను నొక మర్కట సంగీతశాల కలదు. నిర్వాహణ మంత్రియు వీరి యాధీనమందు గలదు. ఆస్థాన పాండిత్య గారి చేను Archestra వీరిక లభించినంగున వాయిద్య ములు, సంగీతములు చక్కగా జరుగుట కొక యజ మాని వీరలోనొకరికి కలడు. ద్వంద్వము మాస్టర్ కొకడు కలడు. వీరి యాజ్ఞకు బద్ధులై మిగిలినవారు తమతమ కార్యములు నెరవేర్చుచుందురు.

అమెరికా స్త్రీలు

అమెరికా స్త్రీలు మనవారివలెగాక స్వయంకృషి వలన తమను తాము పోషించుకొనుచున్నారు. కాంగ్రెస్ లెక్కలపైగా స్త్రీలు తమ జీవనోపాధులను సంపాదించు చున్నారు. వీనిలో ౯౬౭౫౭౪ స్త్రీలు తంత్రీకా ర్యాలయములను, ౭౨౬౭౨౩ మంది సంగీతనాట్యశాల లలో, ౩౪౬౫౪౭ స్త్రీలు విద్యాశాఖయందు, ౭౬౨౮౩౬ మంది దాయీలుగను, ౮౩౪౭౮౮ గణితశాస్త్రమునందు, ౫౬౭౮౭౮౮ గురు క్లెర్కులుగను, ౮౭౨౧౬౭ గురు మున్షీలుగను సంపాదించుచున్నారు.

చాడీలు చెప్పు కనరు

అమెరికా స్త్రీ యొకవిధమగు కనరు నిదపరచి నది. దానిపై చేరుగలవారు చెప్పు మ దెవరైన ఏమైనను చదివిన, చేరుగలవారికి జరిగిన యుదంతమంతయు పూసగ్రుచ్చినట్లు తెలుపును. ప్రత్యేక శిరాతో చేరు ప్రాయబడి యుండును. నీటిలో ముంచిన చేరు కనబ డును. చింప ప్రయత్నించిన వెంటనే, చించివారిని టకు ప్రయత్నింపబడినదని స్పష్టముగా యక్షరము లు కనబడును. ఒకసారి బయటపెట్టినదని చూచుటకు పెట్టిన చించి యుత్తరము పెట్టబడినదని స్పష్టపరచును. ఈ కనరుపై కొన్ని రసాయనద్రవ్యములు ప్రవహింపజేయ మున వ్రాయబడును.

విచిత్రమగు పెట్టె

గవర్నమెంటువారు ధనముకాపాడుట కొక విధమైన పెట్టె శాస్త్రజ్ఞుల యాజమాన్యమున సిద్ధపర చిరి. దీనిలో యంత్రముల ద్వారా హస్తకంకణము ల మర్చబడినవి. డబ్బుహరించి మూత పెట్టునప్పుడైనను, పెట్టెతాకిన దొంగ హస్తములు కంకణములతో బంధింపబడును.

నడుచుచున్న రైలుబండిలో టపానిచ్చుట

మనదేశమందలి రైళ్ల వేగము గంటకు ౪౦ మైళ్లు, ఆంగ్లదేశమందలి రైలు వేగము ౫౦ మైళ్లకు మించదు. (?) మధ్యస్టేషనులలో యాగకున్నప్పుడు ౭౦–౮౦ మైళ్ల మధ్యన నడచుచుం డును. ఒకొకప్పుడు ౧౦౦ మైళ్లవరకుగూడా బండి యాగక నడుచుచుండును. యీమధ్య స్టేషనులయం దు టపా సౌకర్యమున కొకవిధమగు యంత్ర మమర్చ బడియుండును. రైలులో అట్టిదే యుండును. టపాసం చులు వీనిపై నుంచి మరనొక్క నవెంటనే సంచులు గది యందలి యంత్రము పైబడి బండియందలి సంచులు, వీని లో బడును. గదియందలి యంత్రమున కొకవిధమగు జాలి యుండును. సంచులుదానిలో పడగనే మరనొక్కు మను. అప్పుడవి లోపలపడును. ఇట్టువంటి యంత్ర ములు ఈస్టిండియా రైల్వేవారు మనదేశమునందు త్వరలో ప్రవేశపెట్టుటకు ప్రయత్నించుచున్నారు.

తులసీబాయి

ఏకాంక నాటకము

(ఎ. రాఘవ రంగా రావుగారు)

ప్రథమ ప్రదేశము అరణ్యమునందలి యొక్క త్రోవ.

(శిబికారోహయై తులసీబాయి యును, పరిజనముల రాజపుత్రులు త్రోవనడచు చుందురు)

తులసీబాయి—(తనలో) అయ్యో! ధర్మమన నెంతటి రాక్షసి? రాక్షస కృత్యమునకే ధర్మమను పేరు గాబోలు! ఏజాతి, ఏ మతము ధర్మమను పేరి టి అయశృంఖలములచే బంధింపఁబడునో దానికి స్వాతంత్ర్య శక్తి, సౌఖ్య జీవనమును మాట సున్నయే గదా? అయ్యయో! నన్ను మాతాపితరులు కనీ, గారాబముచే సాది తండ్రు చావిలో త్రోసివేయుట నీ పనిఁ దలపెట్టినారు వాక్యము—!

ఆ. వె. మగని, మగఁడు ప్రేమ • మదిలోన గలిగియు
పెండ్లి జేసికొనఁగ • ప్రేమవివాహ
ధర్మబంధమనుచు • దలఁచి తద్వ్యతిరిక్త
కార్య మాచరింప • గలదె సుఖము?

మగని మొగము నేనును, నా మొగము మగఁడును జూడలేదు నేను మాతల్లి గర్భమందున్నప్పుడు నా తండ్రి "నా కొడుకు బిల్ల కలిగిన నీ కొడుకునకిచ్చెద" నని వాగ్దానము చేసెనట ఆ వాగ్దానము కతమున నే నాయనకు ధర్మపత్నిని, నాకాయన ధర్మపతియయ్యెనట ఈ ధర్మదాంపత్య మెన్నినాళ్లు నిలుఁగలదు? ఇందుకు వ్యతిరిక్తమయిన ధర్మవ్యాఖ్యల మై యదోగతికి జనెదమట ఇట్టిదాని నీశ్వరకల్పితమని ధర్మమని చెప్ప వచ్చునా?

ఆ. వె. మొగము జూడలేదు, • ముచ్చటాడఁగలేదు
హృదయమందు ప్రేమ • యెట్లుగలదో?
యిట్టివానికేను • యింతినై యుండఁగ
నేర్పరించు ధర్మ • మెంచుకొనెను

పోనిమ్ము, ఆ ధర్మభర్త యెవఁడో? ఎట్టివాఁడో? చూడకున్నను అతని తోడనే కాలము వెడల బుచ్చుకొని యెదనన్న ప్రస్తుతమాతఁడు రోగశయ్యపై నున్నాఁడట వాగ్దానము ప్రకారమా రోగశయ్య నుయిమున్న వానికే నా వివాహము బలికి పశువుగాని పోయినట్లు నేను కొని పోఁబడుచున్నాను చేజేత జేయుచు నా కేదేమయిన—అయిన యెడల — నా దురదృష్టము, పూర్వ జన్మసంచితము, సహగమనము జేసి శాశ్వత సౌఖ్యభాగినినగు నీదేహము మంటపాలు సేయవల యును లేదేని సహగమనమునకంటె కఠోరమగు యావజ్జీవ వైధవ్యమను ప్రతిదీక్షఁబూనవలయును. ఇది యే నా ధర్మము! దీనినేనా మహర్షులు బోధించినది!

ఆ. వె. పరిశ్రమదఁ గనప్రపు • పతిహీనము జూడక
[illegible]
[illegible]
[illegible]

[illegible]

సీ. మనసార గోరిన • మగని బాహువులలోన
నానందమునఁగవ యా • పడఁతి మేను
ప్రేమతో నిండిన • ప్రియునితోయొంటికంబున
నెంతయుగ దగిన యా • వెలఁది మేను
దర్పసూచకమగు • ధవుని దేహంబులో
మిళితమౌఁదగిన యా • మెలఁత మేను
అనురాగమునఁ బొంగి • నాథుని సహచర్య
మాచరింపఁగ దగు • యువతి మేను
ముప్పుమొగమేమి యెఱుఁగని • పురుషుగూర్చి
యగ్నిలో ప్రెల్లజేయుట • కిందె యెవని
గోలకయ యగ్నిఁ ద్రోయుట • కొంత మేలు
ప్రతికినందున ఫలమగు • పడకేయున్న

ప్రస్తుతము వగని విషమాస్త తటపించినది దైవమా! ఈ విషమాస్థ మాపుటకు సామర్థ్యము లేదా? బలగము ను చేరిట నా దేహము పయి నాకు లేని స్వాతంత్ర్యము వీరు గనబఱచుచున్నవారే నాకు లేని స్వాతంత్ర్యము వీరి కెక్కడిది? మమ్ము నంత మొందింపఁదలఁచిన యెడల మాపై నొక దొమ్ముగు గుంపును దోలఁగూడదా?

(దుఃఖించుచుండును)

(దోపిడి కాండ్రగుంపు ప్రవేశించును)

దొంగలు—(రోషముతో) ఎవరువారు? పల్లకి నాపవలయును. మీ వద్దనున్న సొక్కము గ్రమ్మరింపవలయును చిల్లిగవ్వ దాచుకొనినను ప్రాణములు దక్కవు

పరిజనము—(భయముతో) అయ్యో! ఇదేమి విపరీతము.

తులసీబాయి—(తనలో) బహుశః ఇది బంధపోటు దొంగల గుంపు మంచిసమయమునకు వీరందినారు వీరలు ద్రవ్యముకొఱకు నన్ను నిర్బంధించెదరు, నేను ప్రతిఘటించి ప్రాణము గోల్పోయెదను. ఇదియే సులభ మార్గము

దొంగలు—(తీవ్ర స్వరమున) అట్లు చూచెద రేమి? పల్లకి దింపరు

పరిజనులలో నొకఁడు—మీరు భయపడి పల్లకి దింపెదమనుకుంటిరా? రాజపుత్రుడు—

(వెనుక నుండి యొక దొంగ కత్తితో వేయును అతఁడు చచ్చును)

పరిజనులలో మఱియొకఁడు—(కత్తిదూసి మీరు మాపైకి—(మఱియొక దొంగ యాతనిని జంపును)

దొంగలు—నిష్కారణముగా నేల చచ్చెదరు? మేము మీ ప్రాణముల కొఱకు రాలేదు మాకు ద్రవ్యము కావలయును అందుకొఱకు క్రొవ్వి అడ్డము వచ్చినను దక్కఁడు.

తులసీబాయి—(వేదనతో తనలో) చచ్చుటయునూ కష్టసాధ్యమగుచున్న పనియే అందు కొఱకే నరులు కష్టములనుభవించుచుందురు ప్రతుకుట కపేక్షింతురు. నేను ప్రస్తుతము చావవలయునా? లేక బ్రతుకుటకు [illegible] [illegible] కష్టములు [illegible] [illegible] (ఆలోచించుచుండును)

దొంగలు—పల్లకి నుండి దిగి యీవలకు రావలయును బాబూ! ఏగడేమి?

తులసీబాయి—(పల్లకినుండి దిగి యీవలకు వచ్చును)

దొంగలు—నీయొద్దనున్న సొమ్మిచ్చి యీ ప్రాత బట్టలు ... ఇట్టి బట్టలు నగలు కురిజ యెత్తు బంగారము నెంజి లేసిన మా కీయవలయును లేకున్న—(కత్తిజూపుదురు)

తులసీబాయి (నివ్వెఱపడి చూచుచుండును)

(ఒక గుఱ్ఱపురౌతు హఠాత్తుగా గుంపులో ప్రవేశించి ఒకరిద్దరు దొంగలఁజంపి తక్కిన వారల నారదోలును)

తులసీబాయి—(ఆనందముతో) అయ్యా! మీ రెవరు?

గుఱ్ఱపురౌతు—నేను అక్బర్ చక్రవర్తి సేవకులలో నొకఁడను

తులసీబాయి—మీరు తురుష్కులయి యుండియు మాకు సాయ మొనరించి నందులకు మీ గుణము పొగడఁదగి యున్నది

గుఱ్ఱపురౌతు—తురుష్కులేమి ఎవరేమి ప్రపంచములోని మానవులందఱ నొక్క దేవుఁడు సృజియించి నాఁడు కొందఱనొక తీరుగజేసినాఁడు; మఱికొందఱ నింకొక తీరున నుంచినాఁడు ఒక మతమే దైవ సృష్టి మతము వేరొకటి కాదనుట పొరపాటు అట్లయిన దేనిని దైవసృష్టి మతమనుచు మనము పోవానిని యందలి జనులకు దారిద్ర్యము, కష్టము, దౌర్భాగ్యము లేకుండవలయును దైవసృష్టి మతము వేరొకటి కాదనుట పొరపాటు అట్లయిన దేనిని దైవ సృష్టి మతమని మనమంగీకరించినదో దానియందలి జనులకు దరిద్రము, కష్టము, దౌర్భాగ్యము లేకుండ యుండవలయును దైవసృష్టి మతము కానిదియున్న దాని యందు సౌఖ్యము, సౌభాగ్యము లేకుండ బోవలయును కాని అట్లు జరుగుటలేదు ప్రతిమతమునందును కష్టము ననుభవించువారు, సుఖము ననుభవించువారు, ధనవంతులు బీదలు సమానముగా నున్నారు కావున యేమతమును కూడ దైవసంమత మతముగాదని యనుటకు వీలులేకుండ నున్నది అది యటుండనిమ్ము కాని మనుష్యుఁడు హిందువైనను, మహమ్మదీయుఁడైనను మఱెవ్వఁడైనను విపద్దశలో నున్నప్పుడు చూచుచు నూరకున్న వాని నీశ్వరుఁడు క్షమింపఁడు అట్టివాఁడు ప్రపంచమున గర్హ్యుఁడు మనుష్యజాతికి గర్హ్యుఁడు

తులసీబాయి—(తనలో) ఎంత సరళ హృదయము! ఎంత దయార్ద్ర చిత్తము దైవమా! ఇట్టి పురుషోత్తముని సేవ యే పుణ్యవతి యొనరించు చున్నదో గదా!

గుఱ్ఱపురౌతు—బోయీలూ! పల్లకి నెత్తుఁడు

(బోయీలు పల్లకి నెత్తుదురు అందఱు నెక్కి మూడా కొన్ని కోసుల దూరము నడచెదరు)

గుఱ్ఱపురౌతు—(విగ్న మానసముతో) అమ్మా! [illegible] నే నెరిగె.

భోగాయి—అయ్యో! మీ దయవలన ప్రాణముతో మాయింట చేర గలిగితిమి. ఈ గ్రామమే మాకు చేరువయినందుకు. ఇదియే నా యొక్క మరదలు కాబోవు అత్తవారియిల్లు. మాటతప్పరాదను భావముతో మరణము లోబడి మరణమునకు సిద్ధముగానున్న వానికి పెండ్లిచేసి తీసికొని పోవబడుచున్నదీమె.

గుజ్జుపురోహి—(నివ్వెఱపడి) ఏమి! వానికి తండ్రియట్లు నిశ్చయించెను. వీరెట్లు తీసికొని వచ్చుచున్నారు. అతండ్రి మనుష్యుఁడా! లేక పిశాచియా!

తులసీబాయి—(లోలోన దుఃఖించు చుండును)

గుజ్జుపురోహి—అమ్మా! సర్వేశ్వరుఁడు కరిన చిత్తుఁడు గాఁడు. సర్వభూత దయగలవాఁడు. మానవులను కరుణ కళేబరముల నిచ్చినాఁడు మంచిచెడ్డలను విచక్షణసేయు దివ్యజ్ఞాన మిచ్చినాఁడు శక్తి నిచ్చినాఁడు. అట్టి శక్తిని అట్టి జ్ఞానమును వినియోగ పెట్టుకొనలేక సుఖమనుభవించుటకు మార్గమున్నను నా ప్రారబ్ధ మంతే యని యనుకొని అదృష్టమును కోలుదన్నుకొని కష్టజాగురలో జిక్కి దేవుని దిట్టిన లాభ మేమున్నది. మనుష్యుని కష్ట సుఖములకు మనుజుఁడే కారకుఁడు. క్రింద బడియున్న వానికి పెండ్లిచేయుట, వాఁడు చచ్చిన బాల్య దురదృష్టవతి యనుట, ప్రతికి బాగు పడవలసిన వారలను సతియను పేరిట సజీవ దహనము జేయుట, మొదలగు దురాచారములు మానవులు తొలగించుకొనిన తొలఁగి పోవును. అన్ని మతములలోను యిట్టివి కొన్ని లేక పోలేదు. అవి యన్నియు తొలగించుకొనిన తొలఁగి పోవునవే. అంతియ కాదు. తొలఁగింప వలసినవే. ఒకని బలాత్కారము సేయుట, ఒకరిదాపునలో నుండగా పనియము చేయక పోవుట, స్వమతాభివృద్ధికొరకు పర మతముల పీడించుట, ధర్మమని దుర్మార్గ మొనరించుట అన్ని మతములలో పాప కార్యములని యెన్నబడినవే. ఇవి లేవన్నిటి.

తులసీబాయి—అయ్యా! తమ నామమేమి?

గుజ్జుపురోహి—అబ్బాసే బాబా.

తులసీబాయి—అయ్యా! నాదోషమునవి (తలంగనిపోయి పోవును)

గుజ్జుపురోహి—(గ్రహించక) చేసిన పనికి ప్రతిఫలము నా కవసరము లేదు. ద్రవ్యాశచే నైనను తీసికొనుటకు నేను పేదవాఁడను కాను.

తులసీబాయి—ఈ యుంగరము విలువ యెనది కాదు. కావున నే మీకు సమర్పించు కొనుటకు సాహసించితిని. మీ యమూల్య రత్నాభరణములలో నిది చంద్రునిలోని మచ్చవలె నుండగలదు. మీ యట్టి యుదార పురుషులు నివసించు చున్న యీ భరత భూమియందు నాబోటి నిర్భాగ్యయగు అనాధ నివసించు చున్నట్లు వెలలు దీసిన మీ భూషణములలో నీ యుంగర ముండగలదు. ఇట్టి సామాన్య వస్తువులఁ జూచి నప్పుడు నాబోటి సామాన్యులగు అనాధలు మీ స్మృతికి వచ్చుచుండ వీలు గలదు.

గుజ్జుపురోహి—(తనలో, ప్రత్యక్ష విశదించి పరిస్థితులు [illegible] మీ సుందర వదనమునుండి దివ్య వాణి వెడలుచున్నది. [illegible] మహామ్మదీయు [illegible] తప్పక వివాహమాడెదను. తీసుకొను (ప్రకాశము) అనుగ్రహ పూర్వకముగా నిచ్చు వస్తు వెంతటి దైనను వలయునే. (తేయు చూచును

తులసీబాయి—(తనలో) తలవ్రాతను [illegible]

గుజ్జుపురోహి—(నిష్క్రమించును)

తులసీబాయి—(తనలో) అయ్యో! యెచ్చటి మన్మథ జీవనతరంగ మొకటి విజృంభించి పోయినది. ఇంకె మందు నిమ్మవట్టిది భంగమో తరంగమో! తరంగ మేకమగుం దీ జీవన సముద్రమందు భావనోపము. (అందఱు నిష్క్రమింతురు)

——

ద్వితీయ ప్రదేశము

తులసీబాయి అత్తవారియిల్లు

(తులసీబాయి ఉపవిష్టయై దుఃఖించుచు కూర్చొని యుండును. మఱి కొందఱు బంధువులు పురోహితులు నిలువఁబడి యుందురు)

పురోహితుఁడు—అమ్మా! తులసీబాయి! మా నవుఁడు జన్మమెత్తుట మరణము కొఱకే యని తెలుప వలయును. చావెవనికి దప్పదు. కాని ధర్మ మ్యుకము కాపాడ జూడ వలయును.

తులసీబాయి—(తనలో) ఎక్కడి ధర్మ మ్యుతము? నేనెవతెను? ఆతఁడెవఁడు? మరణ శయ్యపయి నున్న వానికి వివాహమేమి? అతఁడు మరణించుట యేమి? నేను చేయఁదగిన ధర్మమేమి! (విచారించి) సహగమనము గాబోలు మొదలు చేయాయనవు సతి నైనగదా నా సతీత్వము నిలుపుకొనుట. వీరందఱు ధర్మమను పేరిట నన్ను సజీవ దహనము చేయుదలంచు చున్నట్లున్నది. ఈ క్రూర రాక్షసుల బారినుండి నను గాపాడు వాఁడెవఁడు? అయ్యో! ధర్మ పిశాచమా! నీ వెంత కఠోర తాండవ మాడు చున్నావు. వివాహ మనగేమో, మగఁడనగేమో తెలియని పసి పూవల గొంతులు కూడ నీ కబళములగుచు యిటుల ఒఱకు చున్నావు. నీ విశృంఖలత్వ మేమన వలయును. ప్రపంచ మందన్ని విషయములకు నాశనము గలదు, నీకు మాత్ర ము లేనుగదా! (మిన్నకుండును)

పురోహితుఁడు—అమ్మా! మన జాతిలో రెండే మార్గములు గలవు. ఒకటి భర్త ననుగమించుట, రెండవది భర్తృ నామస్మరణ జేయుచు సన్యాసి నీ రూపమున యావజ్జీవ వైధవ్యము ననుభవించుట.

తులసీబాయి—అయ్యా! నన్ను సహగమనమో వైధవ్యమో యనుభవింపు మనుచున్నారు. అతఁడు నెంతమాత్రము బొట్టు లేనుకొని భర్త యనెగా—?

పురోహితుఁడు—భర్త యనగా వివాహమాడిన యతఁడు మెడలో పుస్తెకట్టిన యతఁడు.

తులసీబాయి—నేను చాలపెండ్లిండ్లలో చూచినాను పుస్తెకట్టుటకు ముందు పురోహితుఁడు పూజ చేయుచు ఆటుపిమ్మట నాతఁడు దానిని చేతఁబట్టు కొని యా సలసుందున్న జనులందఱ చేతులతో ముట్టు కొనునట్లు చేయుచు ఆపిమ్మట వరుని చేతికిచ్చి కట్టించును. అట్లు చేయుటకు కారణము వీరి ముంగిర [illegible] ఎవరిచేతివాఁడో యొట్టిదో యని మాట్లించు చున్నారని చెప్పినారు. ఆమాటయే నిజమయిన సభ యందున్న వారందఱు పుస్తెకట్టిన మగనే కావలయును. [illegible] యయ్యెను.

పురోహితుఁడు—[illegible] మగఁడు.

[illegible] వివాహము

పురోహితుఁడు—లేదు, లేదు పెండ్లి యన్న తండ్రి యనుమతియే పెండ్లియగు విషయము. కాని స్త్రీకి స్వాతంత్ర్య మెక్కడిది? అది వరించిన నేమి? వరింపకున్న నేమి! ఎవనికి తండ్రిచే దాన మీయఁబడునో వాఁడు జీవించు పర్యంతము సేవ చేయ వలయును. వాఁడు మరణించిన మరణింప వలయును దానికి స్వాతంత్ర్య మెక్కడిది?

తులసీబాయి—అదిదేమి జన్మమేగదా! అది నొక ప్రాణమున్నదియే గదా?

పురోహితుఁడు—ఉన్ననో—? ఏమి ప్రయోజనము? దబ్బదివాల్గు ఱేఁడు జీవరాశి లేదా? అందులో నాకదాని దొక జన్మము పురుషులకు దప్ప స్త్రీలకే ప్రాణమైన స్వతంత్ర శక్తి గలదా?

తులసీబాయి—స్త్రీలు పురుషులకంటె యేమని లోతక్కువ? చదువుట—స్వారిచేయుట— యుద్ధము చేయుట

పురోహితుఁడు—చాలుచాలు. అవియా, అవి పురుషుఁడు నేర్పిన స్త్రీల కెక్కడినుండి వచ్చినవి. ఇవన్ని యెందులకు మా ధర్మ మందు— పతితో సహగమనము జేయుటయో, లేక యావజ్జీవ వైధవ్యము ననుభవించుటయో యీ రెండే కావలయును అంతకు మిక్కిలి ధర్మ మాత్రము లొప్పికొనవు

తులసీబాయి—వైధవ్యము ననుభవించుటకు ముందు చదువఁబడు మంత్రములలో స్త్రీలకు పునర్వి వాహముల్ల కలవఁట గద—?

పురోహితుఁడు—కలదో లేదో. అదంతయెందులకు? నీకు పునర్వివాహముల వంక బుద్ధిపోవుచున్నది. ఇట్టి నీచబుద్ధి గలవారలకు సమాజమందు తావులేదు. బాల్య చాపల్యమున నీ వీ మాట యనవలసి వచ్చె కాని యింకొక రనినచో యీ క్షణమున కులమ్రష్టత కావలసి వచ్చును. ఇటువంటి పిచ్చిదుర్భుద్ధి జనించి ధర్మ భ్రష్టవు అయిన యెడల కులభ్రష్టవు కాగలవు. అవల ప్రేత సంస్కారములు, కూర్చుండగా, అంతలో విచారింపు కొనుము (నిష్క్రమింతురు)

తులసీబాయి—ఇదెంత ఘోరముగా నున్నది.

సీ. పడఁతివరింపని వానికి మెడ గట్టి
 పతియని నిర్బంధ పఱచినారు
కనులఁజూడక మున్నె కాయమాతఁడు వీడ
 ముండవై పుట్టిన దండినారు
పురుషుని దేహంబు ముట్టకుండఁగానె
 మఱిపెండ్లియన వీలు మాన్పినారు
మంచిదాని చిలిఁబడి గ్రమ్మును లేకున్న
 వైధవ్యపదమని బలికినారు
ఇలలోకొక యుడుగు తప్పిన నిల్లువెళ్ల
 గొట్టెదమటంచు కాఁపులు గూసినారు
ప్రాణములను జేదికొనిన పాడు పర్వ
 ధర్మ మెట్టుల వరియించి దలఁచినారొ.

సీ. నో[illegible] గనిజీవ బాలను బట్టియు
 [illegible] పరమధర్మ
[illegible]
 [illegible]
[illegible]
 [illegible]
[illegible]
 [illegible]
 [illegible]

వివిధ విషయములు

తూర్పు ఆఫ్రికా భారతీయులు

తూర్పు ఆఫ్రికా యందలి భారతీయుల పరిస్థితు లు నివేదించుటకు రాజ ప్రతినిధిగారి వద్దకు భారత శాసన సభ్యులు రాయబారముగ వెళ్ళిరి. రాజ ప్రతినిధిగారు తమ సానుభూతి తెలుపుచు భారతీయుల గౌరవము గాపాడుటకు సర్వ విధముల ప్రయత్నించెదమని నుడివిరి.

అ. భా. కాంగ్రెసు సంఘ సభ

ఈ సంఘము పై సమావేశము బొంబాయియందు ఈ నెల ౨౮, ౨౯, ౩౦, తేదీలలో జరుగునని ప్రకటింప బడి యుండెను. కాని కలకత్తాలో పేరోక తేదియందు జరుగునని కార్యదర్శిగారు తెలుపుచు న్నారు.

రాజ్యసభ

స్టేటు కౌన్సిలునందు విదేశ నూలుపై పన్ను విధించు చట్టమును, యంత్రముల పన్ను తగ్గించు చట్టము ను అంగీకరింప బడెను.

హిందూ మహమ్మదీయ మైత్రి సభ

ఈసభ ఢిల్లీయందు ఇంకను జరుగు చున్నది. గోవధ మసీదు ముందట వాద్యముల గూర్చి మూడు దినములు చర్చలు జరిగెను. కాని యే తీర్మానము కానులేదు. గోవధ విషయమై విచారించుటకు ఉపసంఘ మేర్పాటు చేయ బడినది.

ఆత్మలకు చికిత్స చేయువారు కావలయును

మహాత్మా గాంధీగారు తిరుమ నాపల్లి యందు రాజాగారి ఆసుపత్రిలో రేడియం సెక్షన్ (Radium Section) తెరచుచు ఆసుపత్రులు, డాక్టరులు వృద్ధి చెందుట నాగరికత సూచకము గాదనియు, శరీర చికిత్స జేయువారికన్న ఆత్మ చికిత్స జేయువారు కావలయుననియు, వాక్రుచ్చిరి.

ఖరగ్పూరు కార్మికులు

బెంగాలు నాగపూరు రైల్వే కార్మికులు గత మూడు నెలల్క్రింద సమ్మెకట్టి యుండిరి కదా. దాని ఫలితముగ కంపెనీ యుద్యోగులు సుమారు ౨ వేల పనివాండ్రను తొలగించుట కుద్దేశించిరి. అందుచే కార్మికులు అసంతృప్తులై ౧౦ వేల మంది పని మానుకొని యున్నారు. వారు తమ సోదరుల యుద్యోగము నందుంచుటకై కోరుచున్నారు. వారి స్త్రీలు తమ భర్తలను తొలగించిన భోజనము లేక మాడవలసి వచ్చునని అధికారులను విన్నవించు కొనిరి.

చక్రవర్తిగారి విరాళము

గుజరాత్ వఱదల సహాయనిధికి చక్రవర్తిగారు రెండువేల పౌండ్లు విరాళ మొసంగి యున్నారు.

మహాత్ముని ఉపదేశములు

మహాత్మా గాంధీగారు తమిళనాడు యందు సంచారము చేయుచు వివిధ పురములయందు ఉపన్యాసములు గావించిరి. దిగువ సంగ్రహముగ ప్రకటింప బడినవి.—

బ్రాహ్మణేతర సోదరులకు

హిందూ ధర్మము వృద్ధిజెందుటకే వివిధ గ్రంథము [illegible] [illegible]
[illegible]
[illegible] కంటె [illegible] మానవులు [illegible] ప్రేమించుట. ధర్మ మనగను. ప్రేమయును, విశాలమగు దృష్టియును ధర్మము గాజాలదు. కేవలము హిందూ మతమునందు వ్యాపించి యున్న దురాచారములను పోగొట్టుటకు మీరు కూడ సహాయము చేయవలెను.

బ్రాహ్మణ బ్రాహ్మణేతరులు

బ్రాహ్మణులకు — అయ్యలారా! మీరు విద్యానిధులు త్యాగమూర్తులు. "భవతి భిక్షాందేహి" యను బిరుదు గల్గిన మీరు సేవకులుగా [illegible]. కావున బ్రాహ్మణేతరులు కోరునదంతయు వారికి వదలుడు. వారు వదలిన దానితో మీరు తృప్తిపొంది యుండుడు. నాయీ యుపదేశమును అనుసరించిన బ్రాహ్మణులు అనేకులు తోడి ప్రత్యర్థుల చేయుదురు.

బ్రాహ్మణేతరులకు — అయ్యలారా! మీలో సనాతనమగు అస్పృశ్యతను దెబ్బకొట్టుటకై మీరు ఆతురత పడక, కన్నుగానని వారై బ్రాహ్మణుల కొరకై కోపము వంశ పారంపర్యముగా మీకు అలవడిన విజ్ఞానమును నేలబారు చున్నారే! ఒక కతమున పోటుకత్తి (కత్తిపోటయిన గానచ్చును) హిందూ మతము యొక్క బునాదిని పెకలించు చున్నారే! హిందూమత బాహ్యాడంబరములపై మనసు ఉంచి ఆ యంతర సారమును గూడ పారవేయు చున్నారే! మీలో పలువులు వర్ణాశ్రమ ధర్మమును దూషించు చున్నారు.

కావున బ్రాహ్మణులును, బ్రాహ్మణేతరులును హిందూ జాతి యొక్క ఉద్ధరణమునకు గోరి ప్రతియొక్కడును మనో నైర్మల్యము గలిగి వర్తింప వలయును.

మురికికాలువల ఇన్స్పెక్టరు రిపోర్టు

౨

గాంధీ మహాత్ముడు మిస్ మేయో యొక్క "మదరు ఇండియా" గ్రంథమును విమర్శించుచు ఎంగ్ ఇండియా పత్రిక యందు ప్రధాన వ్యాసము వ్రాసిరి. దాని సంగ్రహము క్రింద పొందుపరచు చున్నాము.—

శ్లో॥ గుణాయంతే దోషాః సుజనవదనే దుర్జనముఖే
గుణా దోషాయంతే తదిదమపినో విస్మయపదం
మహామేఘః క్షారం పిబతి కురుతే వారి మధురం
ఫణిః క్షీరం పీత్వా వమతి గరళం దుస్సహతరం

శ్లో॥ పిబంతి నద్యః స్వయమేవ నాంభః
స్వయం న ఖాదంతి ఫలాని వృక్షాః
నాదంతి సస్యం ఖలు వారివాహాః
పరోపకారాయ సతాం విభూతయః

ఈ గ్రంథము ఒకాను చాకచక్యముతో వ్రాయ బడినది. అందు పొందుపరచ బడిన వాక్యములు సత్యముతో కూడుకొనినట్టి గ్రంథ స్వరూపము కలిగించు చున్నవి. కాని దీనివలన నాకుమాత్రము మురికి కాలువల తనిఖీచేయు ఇన్స్పెక్టరు కాలువలు నిర్మించుటకుగాను, పరిశీలించుటకు గాను, ఉద్దేశముతో చంపిన నివేదికవలె గన్పట్టు చున్నది. మిస్ మేయో హిందూ దేశమునకు అధమమున్న మురికి కాలువల పరీక్షించుటకు గాను, నిర్మించుటకు గాను వచ్చి యున్నట్లు మనము నిర్ణయింప నవసరములేదు. కాని ఆమె మురికి కాలువలు భారతదేశమని వ్రాయు చున్నది.

ఈ దేశము గూర్చిన జ్ఞానములేని వారు ఆమె [illegible] [illegible]
[illegible] ఈ గ్రంథమువలన [illegible]
[illegible]. కాని సేను అమెరికా [illegible] వ్రాసి ప్రకటించిన సేను వ్రాయు విశేషములు సత్యమేయయి యున్నను, నా వ్యాఖ్యానములు అదే విధముగ నిరూపించ లేక మానను.

మిస్ మేయోగ్రంథ మే విషయమునందైనను బాగుగలేదు. ఆమె భారతదేశము గూర్చి అభిప్రాయించిన గ్రంథము లన్నియు చదివినట్లు కాని దానివలన తృప్తి పొందక పోవుటచే స్వయముగ వీక్షించదలచి ఇచటికి వచ్చి కనుగొనెను. కాని ఆ గ్రంథమును జాగ్రత్తగ చదివిన పిదప ఈ వాదము నమ్మజాల కున్నాను.

ఈ గ్రంథము వ్రాయుటకు ఇతరుల యొండి ధన సహాయము పొందకుండినను యుండిన, మిస్ మేయో భారతదేశపు మేలును, బ్రిటీషు ప్రభుత్వపు కీడును, యామె కోరి మాత్రము సహించ జాలనట్టి స్వభావము గలదని తెలుచున్నది. ఈమె ప్రభుత్వపరిగణిత విమర్శకులలో చేరజాలదు. ఈ యుల్లేఖించిన విషయము లన్నియు నిజమయినవి గావు. ఆమెనన్ను విమర్శించుట మనా చనకుతే చేయ్యానిపది, కాని ఆమె భారతదేశము గూర్చిన చెడుదృష్టి వలన తొందరచే పొరపాటు చేసినది. భారత దేశములో న్యాయ కార్యనిర్వాహక పరిపాలన యేకముగ నున్నట్లు ఆమెయే వాదించుచు, న్యాయాధిపతులచే విచారణ సలిపినది.

ఇంగ్లీషు వారందరును, అమెరికను లయినను శ్రీమతి ఆమె వ్రాతలను నమ్మనలదు. ఈమె భారత దేశము గూర్చి తెలిసి కొనుట కిచటికి రాసలేదు. ఈమె అమెరికా నందే భారత దేశము గూర్చి ఒక అభిప్రాయము నిర్ధారణ చేసికొని దానికి తగిన ఆధారములకై యిచటికి వచ్చి సమకూర్చినది. ఈ గ్రంథమునకు విశేష వ్యాప్తి కలిగినను పాశ్చాత్య వాఙ్మయమునందు విచారకరము వ్యాఖ్యానమే చేయబడి యుండును. సేను వ్యాసమును మిస్ మేయో కావించిన కార్యమునకు పశ్చాత్తాప పడునని నమ్మి వ్రాయుచున్నాను. దీనివలన భారత దేశమునకును, అమెరికాకును, అపకారకరమనియే నమ్ము చున్నారు.

ఈ గ్రంథము ఇంగ్లీషు వారికెన్ని, అమెరికనులకు నెంత యుపయోగ పడినను భారతీయులు తప్పక పడి లాభము పొందవలయును. ఆమె వ్రాసిన దానిని నిరసించ నవసరములేదు. విషయమును మాత్రము నిరసించ జాలము. ఇతరులు మనల నెట్లు భావించెదరో తెలిసికొనుట మంచిదే. విమర్శకుల వలననే మనము యొక్క ప్రగతి గలుగును. బాల్య వివాహములు మొదలగు వానిని తొలగించుటకై పూర్వముకన్న నెక్కుడు పట్టుదలతో కృషి సలుప వలయును. మన క్రోధ మామె కేగాటి హానికలుగ జేయక మనము బాగుపడుటకే తోడ్పడ వలయును.

గమనింపు

మా పత్రికకు వార్తలు, వ్యాసములు, వ్రాయు విలేఖరులు, విడివిడి యక్షరములతో, కాగితమున కొక ప్రక్కగానే వ్రాయవలయును. ఉత్తరములు వ్రాయ దలచిన మిత్రులు గాని, విలేఖరులు గాని తమ విలాసమును స్పష్టముగా పోస్టు, తాలూకా, జిల్లా మొదలగు వివరములతో తెలుపవలెను. వ్రాయ వలసిన విన్నపము.

సం. వ. పం.

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర భాద్రపద బ॥ ౧౧

బుధవారము

నన్నయ భట్టారక వర్ధంతి

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయమువారు గత శనివారమునాడు నన్నయ భట్టారక వర్ధంతి జరిపి యుండిరి. ఆసభా వృత్తాంతమును స్థలాభావమున ముద్రింప లేకున్నారము. ఇట్టి కవుల వర్ధంతులను జరుపు నట్టిది ఈ నిలయ మొక్కటియే సకలాంధ్ర భాషా భాగమున గణనకు వచ్చుచున్నది. భాషాభివృద్ధికై యేర్పడిన గ్రంథాలయము లిట్టి మంచి పద్ధతిని యనుసరింప గూడదో మాకు బోధపడకున్నది. హైదరాబాదులోని గ్రంథాలయములు [illegible] ప్రత్యేక సభలను సమావేశ పరచుట కనుకూలము లేనిచో, [illegible] వానిలో జేరి సభ్యులకు ప్రాతినిధ్యమిచ్చి, ఎన్నుకొని [illegible] నొనర్ప వలెనని మా యభిప్రాయము. నిర్ణయానికైన ఇట్టి భాషా విషయ కోపన్యాసములందు సభ్యులే కాక సామాన్య జనులు కూడ [illegible] భాషాభిమాన బీజములు నాటుటకు అవకాశము కలుగును. ఆయా గ్రంథాలయాధికారులీ విషయమును గూర్చి యాలోచింతురు గాక!

ఇక సభా వృత్తాంతమును గమనించినచో సభ్యుల నిరుత్సాహకరముగ నున్నదని తెలుపుటకు మిగుల చింతించుచున్నాము. ఒక బాలేందు శేఖరముగారు చెప్పిన నాలుగు మాటలు తప్ప శ్రీ సోమ రాజులుగారేమి, అధ్యక్షులగు ప్రభాకర రావుగారేమి, నన్నయ భట్టు భారత రచనా విశేషములను గూర్చి సంగ్రహముగనైన ముచ్చటించ లేదు. భారతము నెవ్వరు పఠింపలేదే యని వా పోయినంత మాత్రమున లాభములేదు. నన్నయభట్టు రచనయందలి మేలి గోనముల నెత్తిచూపి, శ్రోతలనాకర్షించి, వారికా గ్రంథము జదువ నభిలాష పుట్టునట్లుగా ఉద్బోధించ వలయును. అధ్యక్షుల వారయినను "ఎవ్వతె వీవు.....అట జని గాంచె..." అను మనుచరిత్ర పద్యముల నుల్లాటించిరే గాని నన్నయ పద్యరత్నముల నుదాహరించి యుండ లేదు. ఆయా సమావేశ విషయములను బురస్కరించుకొని, ఆయాకవుల గ్రంథముల ను సారస్వత దృష్టితో విమర్శించిననే గాని సామాన్య జనులయందు భాషాభిమాన బీజములు నాటుటకును, ఆంధ్ర భాష యౌన్నత్యమును జాటుటకును అవకాశ ముండదని మా యభిప్రాయము. లేనిచో ఇట్టి సభలు సోమ యాజులుగారు సెలవిచ్చినట్లు ఈకాలపు సాంవత్సరిక సంధ్యావందనము లగును. కార్య నిర్వాహకు లీవిషయములను గమనించెదరు గాక!

భారతాది గ్రంథములు ఈకాలపు వారు పఠించుట లేదని అధ్యక్షులవారు సెలవిచ్చిరి. కాని ఈవిషయమున మేమధ్యక్షులతో నేకీభవించ జాలము. పూర్వ కవులనుగూర్చియు, గ్రంథములనుగూర్చియు ఈ కాలమునందే ఎక్కువ ప్రచారము గలదని మా యభిప్రాయము. ఇట్టి వర్ధంతులు జరుపుచుండుటయు, గ్రంథాలయములు స్థాపించి యందు పూర్వకవుల గ్రంథములకు అగ్రస్థాన మొసంగుచుండుటయు, వేదికలపై [illegible] యుపన్యాసము లిచ్చుచుండుటయు [illegible] ప్రభావము ప్రసరించు చున్నదో తెలియగలదు. అంతియె గాక, పాఠశాలలందును, కళాశాలలందును, విద్యార్థి మొకలగు పరీక్షలను పూర్వ గ్రంథములు పఠనీయములుగా యుండుట గొప్ప విషయమువా? మరియు ఆంధ్ర భారతీ తీర్థ మొదలగు ప్రజా సంస్థలును ఈ విషయమున చక్కని కృషి సలుపుచున్నవి. ఏమాస పత్రికను, ఏవార్తా పత్రికను తిలకించినను పూర్వ గ్రంథములను సూక్ష్మ పరీక్ష చేసి చర్చించు వ్యాసములు ఎక్కువ గనుపింప గలవు. రాజులును, భాగ్య వంతులును తమ ద్రవ్యమును కవుల పోషణమునకును, భాషాభివృద్ధికిని సద్వినియోగము చేయుచుండు టకు ఉదాహరణములు లేకపోలేదు. ఈ యంశము అధ్యక్షుల కనుభవైక వేద్యము. ఇవన్నియు శుభసూచకములు. పూర్వకవుల ప్రతిభ దినదినము హెచ్చి, దివ్య తేజస్సుతో వెలుంగుచున్నది. అయినను సజీవమైనభాష మార్పులు చెందుచుండుట ప్రకృతి సిద్ధము. అందుచే మనము నిరుత్సాహము చెంద నవసరము లేదు. పూర్వ కవుల ప్రతిభ నాదర్శముగా గైకొని, నవీనోత్సాహముతో ప్రత్యేకించి ఆంధ్ర భాషాభివృద్ధికై ముందుకు నడచుచుందుము గాక!

బాలభటుల క్యాంపు

మహారాజా బహాదరు ప్రశంసించుట

గత ఆదివారమునాడు మహారాజా కృష్ణ ప్రసాదు బహాదురు రోడు హిల్‌నకు వచ్చి బాలభటుల ప్రదర్శనములు వీక్షించిరి. మహారాజాగారు బాలభటుల ప్రశంసించుచు దిగువరీతి నుపన్యసించిరి:—

నేనీ స్కౌటుక్యాంపును జూచి చాల సంతసించు చున్నాను. ఈ యుద్యమము అన్ని విధముల ప్రోత్సాహకరముగ నున్నది. నాకీ యుద్యమమును గూర్చి చాల అభిలాష గలదు. ఈ యుద్యమము అభివృద్ధి నొందుటకై మనః పూర్వకముగ కోరుచున్నాను. ప్రభుత్వ సహాయము కూడ కలిగి యుండు గాక. నేను బాలభటుల అభివృద్ధి గూర్చి యెల్లప్పుడు పాటుబడు చుండెదనని యిందు మూలమున వారికి ప్రతిజ్ఞ చేయుచున్నాను. నాకు మాటల యందు చేష్టలయందు. నిమ్ముల జూచిన పిదప యే ఆనందము గలిగినదో వానిని కూడ మీలో నుండుట జూచి ఆనందించెదను. ఈ యుద్యమమునం దొక భాగముగ గల మితవ్యయమును గూర్చి నా కభినందించగలదు. స్కౌటు సేవింగ్ ఫండుకు రెండువందల రూపాయిలు నొసంగు చున్నాను. కొలది రోజులలో మీ సిటీ కాలేజిని కూడ దర్శించెదను.

దీని పిదప మహారాజాగారు క్యాంపు నందలి వివిధ గుడారములు వీక్షించిరి. పిమ్మట నిట్లు వాక్రుచ్చిరి.

బాలులారా! మీతో సెలవు గైకొను టకు పూర్వము మీరు జదివిన గీతమునందలి ప్రోత్సాహ కరములగు విషయము లాచరణ యందుంచ వలయునని హితవు జెప్పుచున్నాను. మీ జీవితము యొక్క యుద్దేశములు మానవ సౌభ్రాతృత్వము, దేశసేవ, ప్రభుభక్తి అనునవి. కనుక నివి మీరు ఆచరణ యందుంచ వలయునని మరల చెప్పుచున్నాను.

పిమ్మట బాలభట శాఖాధ్యక్షులగు మౌల్వీ మహమ్మదు హాదీ సా॥ సిటీకాలేజి ప్రిన్సిపాలులగు సయ్యదు మహమ్మదు అజం సా॥ మహారాజాగారికి కృతజ్ఞతాభివందనము లర్పించిరి.

స్థానిక వృత్తాంతములు

బ్ర. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి గ్రంథముల, సంపుటములలో కొన్ని సిద్ధమైనవి. సిద్ధమైన ౧, ౨, ౩, ౪, ౫ సంపుటములను షష్ఠిపూర్తి కమిటీ ప్రతినిధులగు గోపరాజు సత్యనారాయణగారు హైదరాబాదునకు తీసికొని వచ్చినారు. వారము దినములలోగా నిజామాబాదులకు ఆ సంపుటముల నర్పింప నున్నారని తెలియుచున్నది.

విద్యా మహాసభ

రాబోవు విద్యా మహాసభకు అధ్యక్షులుగ నుండుటకు విద్యాభిమానిని ఆహ్వానించినా స్వీకరించుట మంచిదని పలువురు తర్కించుచున్నారనియు ఈ విషయమై కార్యదర్శికి లేఖ వ్రాయబడినదనియు తెలియుచున్నది. ఇది చాల మంచిసంగతి.

నన్నయ భట్టారక వర్ధంతి

౧౬—౮—౩౬న నాగరు సాయంకాలము శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయమువారు నిలయపు మందిరమున నన్నయ భట్టారక వర్ధంతిని జరిపియుండిరి. సుప్రసిద్ధ కవీశ్వరులగు మహారాజ శ్రీ [illegible] ప్రభాకర రావు పంతులుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి.

శ్రీ ప్రభాకర రావుగారు తమ ప్రారంభోపన్యాసమున శ్రీకృష్ణదేవరాయలవారిని గూర్చియు, ఆంధ్ర భాషను గూర్చియు ప్రశంసా పద్యములు పఠించిరి. పిమ్మట నాటి ముఖ్యోపన్యాసకులు బ్రహ్మశ్రీ [illegible] సోమయాజులుగారు సుమారు ముప్పావు గంట కాలము ఒక సుందరోపన్యాసము గావించిరి. సోమయాజులుగారు ఆంధ్ర దేశమునందలి మత భాషా విప్లవములను వివరించుచు జినశంకరుల నాటి కాలమునుండి నన్నయభట్టు కాలము వరకు గల చరిత్ర విషయములను విశదీకరించిరి. సంస్కృతాది భాషా పదములు ప్రవేశించుటెట్లు జరిగెనో తెలిపిరి. చాళుక్య రాజ్యముల [illegible] కర్ణాట [illegible] భాషలు ఒకటిగానుండి కర్ణాట భాషయను పేరుతో నెట్లు వ్యవహరింపబడు చుండెనో, తరువాత కర్ణాటకము వేరై చీలి ఆంధ్ర మెట్లు ప్రత్యేక భాషయయ్యెనో వివరించిరి. తరువాత నన్నయ భట్టునుగూర్చియు, భారత ప్రాశస్త్యమునుగూర్చియు కొంచెముగ దడవి, వారికి వేళ కొంచెము తక్కువ నున్నందున ఉపన్యాసమును ముగించిరి. సోమయాజులుగారి యుపన్యాసము నాటి సభా విషయమునకు అంతగా సంబంధము లేకపోయినను, విశేష గ్రంథ పరిశోధనమున మాత్రమే తెలిసికొనదగిన అమూల్య విషయములతో నిండియుండెను.

పిమ్మట నిజాం కాలేజి విద్యార్థియగు [illegible] బాలేందు శేఖరము గారు మాటాడిరి. బాలేందు శేఖరము గారికి గత రాత్రియందు నన్నయభట్టు స్వప్నములో కనుపడి నాటి సభలో మాటాడ వలసినదిగా ఆజ్ఞాపించుటచే తాను మాటాడుటకు సంకల్పించినట్లు తెలిపిరి. నన్నయ భట్టుగారి రూపమును వర్ణింపవలసినదిగా ఒక సభ్యుడు కోరెను గాని వారట్లు చేయలేదు. ఉపన్యాసకులు నన్నయ భట్టుగారి రచనా విశేషములను గూర్చి పద్యముల [illegible] మాటాడిరి. కాని వారు పరిసమాప్తముగా [illegible] వందన [illegible] శ్రోతలు వారి ధోరణి [illegible] సమాప్తము కాలేదు.

అధ్యక్షులవారు సభను ముగించుచు దీర్ఘముగ ముచ్చటించిరి. సోమయాజులుగారి వాద సారమును వివరించిరి. గ్రామ్య గ్రాంథిక వాదములను తడవి గ్రాంథిక వాదముపై తమ యభిమానమును జాటిరి. ఆంధ్ర [illegible] నన్నయ రచించినది మొదలు పూర్వ కవుల రచనా విధానమును తెలుపుచు, మను చరిత్రమందలి రెండు పద్యములను చదివి వివరించిరి. భారతాది గ్రంథముల నిప్పుడెవరు చదువుట లేదనియు, ప్రజా వినోదము చిల్లర వాఙ్మయముపై ప్రసరించు చున్నదనియు, ఇప్పటి కవీశ్వరుల నడిగెవారు లేరనియు, వారికి తగిన యాదరణ లేక కృశించి పోవు చున్నారనియు అధ్యక్షులవారు తమ విచారమును సూచించిరి. నన్నయ భట్టును గూర్చి ఎంతో చెప్ప వచ్చునుగాని కాలము మీరినదని చెప్పి అధ్యక్షులవారు తమ యుపన్యాసమును ముగించిరి.

కార్యదర్శిగారు అధ్యక్షులకును, ఉపన్యాసకులకును, సభ్యులకును వందనము లర్పించిరి.

వాతావరణము

గత రెండుమూడు దినములనుండి వర్షము కురియుటచే నగరమంతయు చల్లబడినది. ఎండ వేడిమి తగ్గినది.

విందు

సోమవారమునాడు సాయంకాలము (Shad mansion) నందు మహారాజా శ్రీకృష్ణప్రసాదు బహాదరు యమినుస్సల్తనత్ గారు [illegible] అధికారులకు విందొసగిరి. సుమారు వేయిమంది విందులో పాల్గొనిరి.

రెసిడెంటుగారు

ఢిల్లీ మండలము నుండి రెసిడెంటుగారు ఈ నెల ౨౫, [illegible] తిరిగి సికింద్రాబాదు చేరెదరు.

ప్లేగు

సికింద్రాబాదునందు ప్లేగువ్యాధి [illegible] తేదినుండి ౧౭ తేదివరకు ౧౧ గురు వ్యాధిగ్రస్తులయి ౯ గురు మరణించిరి.

[illegible] బజారు నందలి [illegible] ౧౦ మంది [illegible] ప్లేగు [illegible] చెరవి యుండెను.

సర్వోపకారిణీ బాలికా పాఠశాల

సికింద్రాబాదు నందలి యీ పాఠశాల బహుమాన ప్రదానోత్సవము ఇటీవలనే ప్రకటింపబడినట్లు ఆదివారమునాడు వైభవముగా జరిగెను. రావుబహద్దరు ముద్దాల వేంకటకృష్ణయ్య గారి యాధ్యక్షతను జరిగినది. బహుమానములు అధ్యక్షులవారు [illegible]. బాలికల కొన్ని ప్రదర్శనములు జరిగిన పిదప [illegible] జరిగెను. పిమ్మట అధ్యక్షులు [illegible] ప్రశంసించుచు పాఠశాలాభివృద్ధిని కోరి ముగించిరి.

మదద్గారు తాలుక్దారుల మార్పులు

మౌల్వి [illegible] సాహెబు [illegible] నుండి భూమ్యాదాయ శాఖ కార్యస్థానమునకును, ఇప్పటి [illegible] మౌల్వి [illegible] సాహెబు [illegible] మార్పుబడిరి. [illegible] జిల్లా [illegible] తాలుక్దారు [illegible] పనిచేయు చున్నా [illegible] భూమ్యాదాయ శాఖ మంత్రి [illegible] అసిస్టెంటుగను మౌల్వి అబ్దుల్ [illegible] సాహెబు డివిజను [illegible] మదద్గారు.

మన విద్యా మహాసభ

ఎనిమిదవ విద్యా మహాసభ (ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు) హైదరాబాదు నగరమున జరుగ నున్నది. ఇది ఎంతో ప్రాముఖ్యము గల విషయము కనుక దేశీయు లందరు, [illegible] దేశాభివృద్ధికి సహకారము కావలయును.

మన [illegible] ఈ విషయము గూర్చి ౧౧ ఆగష్టు నాటి సంచికలో ప్రధాన వ్యాసము వ్రాసినది. ప్రభుత్వమువారు దేశమున విద్యావ్యాప్తికై చేయుచున్న కృషితో పాటు దేశీయులు కూడ [illegible] విద్యా [illegible] కమును [illegible] ఇది [illegible] యదార్థము. కనుక మన [illegible] ఈ విషయమున దేశీయుల ప్రోత్సహించి రాబోవు మహాసభను జయప్రదముగా చేయుటకు [illegible] కావలెను.

నేటికాలమున నిజాం రాష్ట్ర వాసులకు విద్యా విషయమున [illegible] విషయము వేరొకటి లేదు. ప్రపంచ రాష్ట్రముల [illegible] చూచినను, భారత వర్షములోని ఇతర దేశీయ రాష్ట్రములతో [illegible] విద్యయందు మనము సమానత లేము. [illegible] నూటికి ౭౫ గురును, [illegible] నూటికి ౧౧ మందియు, [illegible] రాజ్యమున [illegible] మద్రాసు [illegible] నూటికి ముగ్గురు మాత్రమే కలరు. ఇట్టి [illegible] దేశమునందు [illegible] విద్యాభివృద్ధికై కృషి సల్ప వలసిన వారు మన రాష్ట్రవాసులే.

మన [illegible] విద్యా విషయమున [illegible] మన విద్యామహాసభ [illegible] ప్రశంసింపదగినదే [illegible] నాలుగు మహాసభలు [illegible] పని చేయుచున్నది.

ఈ సంవత్సరమున విద్యాధికులను [illegible] మన విద్యావిషయమున [illegible] గ్రామములనుండి [illegible] మహాసభకు ప్రతినిధులుగా వచ్చి [illegible] ఇట్టి మహాసభల [illegible] సభా [illegible] ఎంతేని అవకాశము కలదు.

సభా [illegible] ఉర్దూ భాష యందుండునని తెలియుచున్నది. అయినను [illegible] పనిలేదు. ఉర్దూ [illegible] గలవారు మనలో ఎందరోని కలరు [illegible] మాతృభాష [illegible] నిరూపణము [illegible] చేయుదురు గాక!

గ్రామసమాచారములు

చాత్రాద శ్రీవైష్ణవ సంఘము (చాడ)

(ఒక విలేఖరి)

భాద్రపద శు॥ ౧౩ గురువారము సాయంత్రము రెండు ఘంటలకు శ్రీమాన్ రంగ దేశికులగారి యధ్యక్షతక్రింద సుమారు రెండువందల సభ్యులచే సభా సమావేశ మయ్యెను. శ్రీమాన్ సింగర దేశికులగారు సంఘ భావమును గూర్చి ముచ్చటించిరి. అధ్యక్షులగారు పై విషయమును గూర్చి తమ అమూల్యాభిప్రాయములు తెలపరచిరి. శ్రీమాన్ తిరుమలయ్య గారు పరాంకుశం రంగయ్య గారును హార్మోనియము పైన పాటలు పాడిరి. రాత్రి సుమారు తొమ్మిది ఘంటలకు సభ జయప్రదముగ ముగిసెను,

పాల్వంచ సంస్థానము

బూర్గంపహాడు

రుద్రంకోటలో మనిషి చనిపోయిన విషయమును గురించి విచారణ సల్పుటకు గాను ఓరంగల్లు మదద్గారు పోలీసు మొహతిమీం సా॥ గారు, జిల్లా సర్కిల్ పోలీసు యిన్స్పెక్టరు గారు వచ్చి, [illegible] మకాంలో కేసును విచారించి వెడలిరి. ఖమ్మం పోలీసు అమీన్ సా॥ గారును, సంస్థాన పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు గారును, సంస్థాన పోలీసు సబు యిన్స్పెక్టరు గారునుకూడ ఈవిచారణలందు పాల్గొని యున్నారని తెలియుచున్నది.

గ్రంథాలయము

ఇచటి గ్రంథాలయము చాల హీనస్థితికి వచ్చుచున్నది. స్థానిక ప్రముఖులు మౌనము వహించి యుండుట చింతయు విచారకరము. కుక్కునూరు గ్రంథాలయ వార్షికోత్సవమునకు విఖ్యాత పండిత కవి వర్యులగు శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగా రాహ్వానింపబడు చున్నారని తెలియు చున్నది. అప్పుడు ఈగ్రామ ప్రముఖులనుకూడ యాహ్వానింప ప్రయత్నములు జరుగు చున్నవని తెలియుచున్నది. కాన యిచ్చటి ప్రముఖులెల్లరు వెడలి ఆ వార్షికోత్సవమున పాల్గొని, ఆ సుప్రసిద్ధ పండితుల నిచ్చటికి కూడ యాహ్వానించిన, వారి యాగమన ప్రబోధంబులచే స్థానిక గ్రంథాలయము, పునరుద్ధరింపబడ గలదనుటలో నతిశయోక్తి లేదు. ముఖ్య పట్టణమునందు, సర్వసౌకర్యములు కలిగిన మన యూరి గ్రంథాలయ మిట్టుల నిద్రావస్థయం దుండుట చింతయు విచారకరము.

పాల్వంచ సంస్థానాంధ్ర జనసంఘము

కుక్కునూరునందు, ఈసంఘ నిర్మాణమును గురించిన సమావేశము కూడ జరుగనై యున్నది. ఈ సమయమున యీ సంస్థానాంధ్రులెల్లరు వెడలి అందు పాల్గొని, యీ సంస్థానాంధ్ర వ్యక్తిత్వమును నిలబెట్టు టెంతయు శ్రేయస్కరము. ఈ సమావేశమునకు ముఖ్య కారకులును, శ్రీ దేశోద్ధారక ఆంధ్ర భాషానిలయ సంస్థాపక, కార్యదర్శులగు శ్రీయుత శర్మగారే యీకార్యమునుకూడ తలపెట్టి యుండుటచే వారి ప్రయత్నములకన్ని విధముల ఆంధ్ర మహాశయులు, సంస్థానాంధ్రులెల్లరు తోడ్పడ గలరని యాశించు చున్నాము. ఈసంఘ నిర్మాణము, విద్యా, భాషా విషయములందు చాల వెనుకబడి యున్న యీ సంస్థానాంధ్రులందు నూతన ప్రబోధ మొనరించుచు, జనులందు విద్యాసక్తి భాషాభిమానము పెంపొందించుటకు కృషి సల్పును గాక!

రుద్రంకోట

ఇచ్చట వినాయక చవితిరోజున యొక సభ సమావేశ పరచబడి శ్రీ అందు యామిజాల వెంకట శాస్త్రి శ్రీ శిలిగం జగన్నాథంగార్లు వినాయక చవితి ప్రాముఖ్యత, వినాయకుని జీవిత చారిత్రము, విద్యా విషయములసుంబంధి యుపన్యాసము లొసంగి సభ్యుల ప్రోత్సహించినందుల కెంతయు ప్రశంసనీయులైరి.

శతావధాని వేలూరి శివరామ శాస్త్రిగారి యాగమనము

మహాశయులు రాజమహేంద్రినుండి స్టీమరులో దయ చేయుదురు. గాన, రుద్రంకోటకు విచ్చేయునప్పుడు, కుక్కునూరు గ్రంథాలయ ప్రధాన పోషకులగు మ, రా. శ్రీ. పలివేల వెంకయ్య పంతులుగారు వారికి తగిన యాతిథ్య గౌరవము లొసంగ దయతో నంగీకరించిరి. వారు స్టీమరు సౌకర్యములం జూచుకొని యే యీ వార్షికోత్సవము జరుగనై యున్నది. ఈ ప్రాంతము ప్రముఖుల కెల్లరకి యాహ్వాన మునంపు ప్రయత్నములు జరుగు చున్నవి. వ్యవధి యంతగా లేనందున ఆహ్వాన లేఖ లందినను లేకపోయినను భాషాభిమానులగు వారలెల్లరు, కూనవరం, రుద్రంకోట, గౌరిదేవిపేట, అమరవరం, బూర్గంపాడు, భద్రాచలం, అశ్వారావుపేట ప్రముఖులు నిలయ శ్రేయోభిలాషులందరు విచ్చేసి యీ వార్షికోత్సవమున కఖండ విజయము చేకూర్చెదరు గాక!

(ఒక విలేఖరి)

ఆలంపూరు

(స్వకీయ విలేఖరి)

మహారాజా సర్ కిషన్ ప్రసాదుగారి రాక

సుమారు ౧౦ దినముల క్రిందట యీ తాలూకాకు మహారాజు గారు విచ్చేసి యుండిరి. కాని వారి రాకతో వర్షముగూడ వచ్చు చుండుటచే పుణ్యక్షేత్రమును నిజాము రాష్ట్రములో ఎల్లోరా అజంతా పిమ్మట అతి పురాతన చారిత్రిక స్థలమును నైన ఆలంపూరునకు వారు వెళ్లజాలరైరి. వీరిరాక వీరు వచ్చుటకు ౧౦ దినములు పూర్వమే తాలూకా యంతటను క్రమ్మిపోయి యుండెను. ఏలనన అధికారులు గ్రామములనుండి అవసర వస్తువులు తెప్పించు చుండిరి. మరియు రైలు స్టేషన్ దగ్గర అనేక డేరాలు కొట్టియుండిరి. మహారాజుగారిని దర్శించుకొనుటకు నూర్లకొలదిగా గ్రామముల నుండి జనులు వచ్చి యుండిరి. వారి యుద్దేశము మహారాజాగారితో రెండు విషయములలో మొరపెట్టుకొనుట కూడనై యుండెను. అవేవన ఈ సంవత్సరము భూముల పై పన్ను శక్తికి మించినట్లు హెచ్చించి యుండుట ఈ తాలూకా మామూలి రాళ్లను గూడ "సంగ్ శిల్" అని పేరుపెట్టి రాళ్ల వేలము వేయుట. ఈ రెండును చాల విమర్శనీయాంశములు. రైతులు మహాజనుల తీరాను చేసి వర్షమునకు గుంపులుగా కూడ వచ్చి యుండిరి. కాని వారికి ధైర్యము చాలక పోయెను. పోలీసుల కత్తుల పహరాను జూచి బెదరి పోయిరి. వారి క్షేమార్థమైన ప్రోత్సాహము కలిగి యుండిన వారు ధన్యులై యుందురు. మహారాజాగారు వచ్చిన రెండవ దినము కర్నూలు (బ్రిటిష్ ఇలాకా) కు వెళ్లి యచ్చట రెండు పురాతన మసీదులను దర్శించుకొని వచ్చిరి. వారి పోకడ పైకి వేడుకగా నుండెను. కావున చాలమందికి వారి విషయము తెలియక పోయినది,

ఆదిహిందూ ప్రబోధము

ఇదివరలో ఇటికేలపాడు అను గ్రామమందలి విషయము తెల్పి యుంటిమి. ఈ గ్రామములోని ఆది హిందువులు గొడ్డు మాంసమును తినుట మానినది చూచి యీ తాలూకాలోని క్యాతూరు అను గ్రామమందలి ఆది హిందువు లుత్సాహ పూరితులై తమంతకు తామే సుమారు ౧౨ దినముల నుండి ఇకముందు గోమాంసాదుల తినుట లేదని శపథములు చేసినారు. ఈ విషయములో మ. రంగా రెడ్డిగారు చాల ప్రశంసనీయులు. వీరు వారికి ప్రోత్సాహము కలిగించినదే కాక వారి విద్యాభివృద్ధికై యేర్పడు యుపాధ్యాయునికి ప్రతి మాసము ౫ రూపాయిలు ఇచ్చునట్లును బాలుర కందరకును పలకలు, పుస్తకము లిప్పించుచునట్లును మాట యిచ్చినారు. క్యాతూరు ఆది హిందువుల కలిగిన యీ యుత్సాహమంతట రగులుకొను గాక!

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము, కుక్కునూరు

విజ్ఞప్తి

మహాశయులారా!

దసరా దీపావళీ సంక్రాంతి పర్వదినములందీ భాషానిలయమునకు విరాళములు వసూలు చేయు నాచార మేర్పడి నిర్విఘ్నముగ జరుగు చున్నది. గత వత్సరములందీ సంస్థానాంధ్ర ప్రముఖు లనేకులు వార్షిక విరాళములు దసరా భిక్షల నొసంగి యీ నిలయాభివృద్ధికి తోడ్పడి మా కృతజ్ఞతకు పాత్రులైరి. ప్రస్తుతము నిలయము ౧౫౨౦ గ్రంథములు ౨౫ వార్తా పత్రికలు ౩౦ మంది సభ్యులు గలిగి ఈ సంస్థానాంధ్ర ప్రముఖుల ముఖ్య పోషకత్వముచే నలరారుచు ఆంధ్ర మహాశయు లనేకుల సహాయ ప్రోత్సాహంబుల బడయుచు, క్రమాభివృద్ధి గాంచుచు నూతన ప్రబోధ మొనరించు చుండుట గత వత్సర నివేదికను గాంచిన విశదము. నిలయ సర్వతోముఖాభివృద్ధికిని, భవన నిర్మాణాది కార్య నిర్వహణమునకును, ధన సహాయ మెంతయేని యావశ్యకము. కాన యీ పర్వదినములందు దేశభాష విద్యాభిమానులగు ఆంధ్ర మహాశయులెల్లరు తమ సాన్నిధ్యమునకు వచ్చినప్పుడు గాని, లేదా యీ క్రింది విలాసమునకు గాని శక్తి వంచనలేక విరివిగ విరాళముల నొసంగియు, యితరులను ప్రోత్సాహించియు యీ సత్కార్య సిద్ధికై తోడ్పడ ప్రార్థించు చున్నారము.

ఇట్లు

విన్నవించు భాషా సేవకులు

వేలూరి సుబ్రహ్మణ్యం. అధ్యక్షుడు.

గౌతమీ క్షేత్రం, కుక్కునూరు,

కూనవరం పోస్టు గోదావరి జిల్లా

శా. వెం. రా. శ్రీ. నా. శర్మ. } కార్యదర్శి.

సంస్థాపకుడు.

[illegible]

(స్థానిక విశేషములు)

కాలమానము

ఈ ప్రాంతముల ప్రత్యక్ష దర్శించిన వారికి కాలము సుభిక్షముగా నున్నట్లుల దప్పక దోచును. వీలు యగును మాప్రా. మీరలో గ్రామము చుట్టు కేదార క్షేత్రములు కంటికింపగు పచ్చని పరికాలతో నిండి యుండుటయు. సేద్యమగు భూమి యేమాత్రమును వ్యర్థముగా నుండక బోవుటయు గాన్పించును. కాని నిక్కముగ... ఆయిన నిచట వారి కృషికి ముఖ్యాధార భూతము లయినవి.

ఏడు చెరువులు

గ్రామము చుట్టును గలవు. వీనియందు నీరు వర్ష ఫలితముగా రాక పోయినను సమీపమున బారు చుండెడు వాగునుండి పిల్లకాలువనవి యేడు తటాకములకును సస్యోప యోగమగు నంతవరకు నీరొస్తురు. ఈ చెరువులే జనుల స్నాన పానాదుల కక్కరవచ్చును. ఒక్కొక ప్పుడు సాధారణ పరిస్థితు లంతటికి ౧౦ మైళ్ల దూరమునగల రాయన్నపల్లి పెద్దచెరువు నుండియు నీరు సప్లయి యగును. చెరువునీరు లేనపుడు బాని యాధారమున గల బావులే మంచినీటి కాధారము.

చేతినిండ పని

నిరంతర కృషి పరాయణులయిన నిచటి సేద్యగాండ్రకెపుడును తీరగాం ద్రవసరము గలిగి యుండుటచేత నిచటయుండెడు పెద్ద యుద్యోగుల యింద్లయందును స్థానిక వర్తకులయింద్ల నిదివరకే నియుక్తులై యుండుటచేత నిచట పనిలేక యుల్లాడువారు లేరు. చేతినిండ పనియయిన కడుపునిండ కూడు గలదు. అందువలన నిచట కష్టము (Labour) చాల తీవ్రము. ఈ కారణమునసే బిచ్చగాండ్ర బాడితరుచులేదు. కష్టపడి తమ జీవనము గడుప నలవాటుపడిన వారున్న బిచ్చగాండ్ర రదు గదా.

పురపారి శుద్ధ్యము

ఈ గ్రామమొక చట్టు పాదము చుట్టునున్న యెత్తయిన ప్రదేశమున నున్నది. చట్టుపై ... యొక్క కిల్లా గలదు. కిల్లా శిల్పము కృష్ణదేవరాయల కాలము నాటిదిగా దూరము నుండియే కాన్పించుచున్నను మసీదు మొదటుమందు నిన్న మొన్నటి ముసల్మానుల చిహ్నములు గాన్పించు చున్నవి. గ్రామము పరిశుద్ధముగా నుండుట కవకాశములు మెండుగా నున్నను గ్రమముగా నున్నందు తెలుపదలచిన కారణములచే నీ గ్రామము చాల పతిత స్థితియందున్నది. మొదలు లోకల్బోర్డు శాఖవారు నియమింప వుండుటయే ముఖ్య కారణము. వారు పారిశుధ్య కార్య క్రమమున ,,ఓనము" లు మొదలు పెట్టవలసి యున్నది. తత్సంబంధోద్యోగులు బాగ దూరకతో గమనించు చుందురుగాక.

అంతటా మామూలే

జనసంఖ్య మాత్రము సుమారు ... కాదు లేదు. స్థానికులలో విద్యార్థులంతంత మాత్రమే కాని యిచట కొంతకాలము నుండియు నున్న నాపరిం... [illegible] ... యుద్యోగులు ... [illegible]

[illegible] ... బహిరంగ మార్గముననే ... తమ ... పనిచేయు ... చుండిన గ్రంథాలయము వ కీయూరి పుణ్య జనులు ఏ నాము రూపములకు నిత్యసర్వసంగళ, మనిపించినారు. ప్రయత్నించిన వారు విచారించ చు సుముఖ సమయమునకై వేచి యున్నారు

గణేశ నవోత్సవము

ఇరజమీరిందు శాఖోద్యోగీయుల కృషి ప్రవాహము మాత్ర మాగునది కాదు గ్రంథాలయ. సంస ద్వారకాక పోయినను బ్రజా సేవ నేదో మార్గమున జేయుచునే యున్నారు. మూడు సంవత్సరముల నుండియు భైపెరట వినాయక చతుర్థినాడు మొదలు నవమి వరకు సామాన్యముగు విధముగ నుత్సవము జరిపెదరు. ఈ సంవత్సరము స్థానికుల కొల్లరికిని ప్రత్యేకాహ్వానము లంపిరి. నిత్యము గణాధిపునకి రెండు మారులు షోడశోపచార పూజ మంత్ర పుష్ప సహితముగ హారతి జరిపిరి. సాయంతనము నాలుగు మొదలు ఆరింటి వరకు గానము ఉపన్యాసములు జరిగెను. ,,ఉపాసన," ,,భక్తి," ,,శంకరాచార్య జీవితము," మొదలయిన విషయములపై నుపన్య సింపబడినవి. రాత్రి తొమ్మిది మొదలు పండ్రెండు వరకు హరికథా కాలక్షేపములు జరిగినవి. గ్రామ జనులు మాత్రము జూపవలసినంత యుత్సాహము జూపక పోవుటయే విచార కరము.

టస్కరు దొరగారి రాక

టస్కరు దొరగారిచటికి వత్తురని తెలియుచున్నది. వారి స్వాగతమునకై ఆక్టింగు తహస్సీల్దారు కారగు శ్రీయుత చెపూరి లక్ష్మి నరసింహారావుగారు ప్రభృతులు గట్టి ప్రయత్నములు తీవ్రముగా చేయుచున్నారు. విధివిరామము లేదు, అఫీసుపనికైన టస్కరుదొరగారు, వారలు జేయుచున్న యోపనలను బరీక్షించుకొని చూడవలసి యున్నది.

నిజాంరాష్ట్ర విద్యామహాసభ

(ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్సు)

ఎనిమిదవ సమావేశము

ఈ మహాసభ హైదరాబాదునందు ౧౯, ౨౦ ఆజూరు ౧౩౩౬ ఫసలి (మంగళ, బుధవారము) దీపావళి సెలవులలో జరుపుటకు కార్యనిర్వాహక సభవారు తీర్మానించి యున్నారు. మహాసభయందు ఏదేని తీర్మానమును ప్రవేశపెట్టవలచి నట్టివారుగాని, మహాసభ యొక్క ఉద్దేశములకు అనుగుణ్యమగు ఉపన్యాసము ఇచ్చుటకు లేక చదువుటకు కోరునట్టి వారుగాని ఆబాన్ నెల తుదవరకు కార్యదర్శికి తెలుప వలయును. ఆబాన్ నెల పూర్తి యగుటకు ముందే అట్టి తీర్మానమును ఉపన్యాసము యొక్క ముఖ్య సారాంశము లును కార్యదర్శికి అందవలసి యుండును. ఎందు కనగా కార్యనిర్వాహక సభవారు వానిని ముందు ఆలోచించి పరిష్కారము చేయుటకు అవకాశ ముండవలయును.

దేశహితైషులును, విద్యాభిమానులునగు మహాశయులు ప్రతినిధిత్వపు రుసుము రు॥ ౩ చెల్లించ ప్రార్థితులు. మరియు ఎక్కువ సంఖ్యలో సభయందు చేరి గడచిన (౧౮) సంవత్సరములనుండి దేశములందు విద్యావిషయక ప్రబోధమునకై స్థాపితమై పనిజరుపు చున్న ఈ యుద్యమమునకు ఈ సంవత్సరము కూడ సాఫల్యమొసంగ ప్రార్థన.

కార్యదర్శి

ప్రాచీనకాలపు హిందూ ఆర్యులు

ఇది రామాయణ భారతముల నాటి మన పెద్దల ఆహారము, వస్త్రములు, వివాహములు మున్నగు అనేక విషయములను తెలుపుచు, మృదు మధురమగు శైలిని మా డపాటి హనుమంతరావు గారిచే రచింపబడిన ఉత్తమ చరిత్ర గ్రంథము. వెల కాపీ ౧-౨ అణాలు. టపాఖర్చులు కొనువారే భరింపవలెను.

ఆంధ్ర కుటీరము, రెసిడెన్సిబజారు
హైదరాబాదు (దక్కన్)

నగర రక్షక శాఖా ప్రకటన

మోటారు బండ్ల లైసెన్సులు ౧౩౩౭ ఫ. ఆజూరు ౧వ తేదినుండి ఆజూరు నెలఆఖరు వరకు ఇవ్వబడును. మోటారుబండ్ల ఇన్స్పెక్షన్ కూడ చేయబడును. కనుక మోటారు బండ్ల యజమానులు తమ తమ డ్రైవరుల లైసెన్సులకొరకు పై ముద్దతులో చేయించవలయును. మోటారులను కూడ ఈ కార్య స్థానమునకు పంపవలయును.

వేంకట రామారెడ్డి
కొత్వాలు

(౭వ పుట తరువాయి)

ఇస్లుధర్మ్మలు రాజ్యంబు నేలుచుండ
కులమందిగ నారి భోకుండ వెలయుగలదె
ఇంక నైన నీనిని రొంగలగొట్టి
మన్నకులము క్షీణించుట కోరునగాదు.

అయ్యో! ఇప్పుడు నేను చేయందగినదేది? గెలం గొత్రగించుకొని యతి వేసముననే—ఛీ! అదికూడదు అంతకంటె మరణమే మంచిది. కాని అతని చితియందే నా శ్రేయము దాగినది. మరుసటి కోరినవానిని మగడని కోరి, అతనితో కూడి కాలి చచ్చుట అంతకంటె గోల. అదిహిందూ ధర్మము గాదు. హిందూ స్త్రీలు తాము కోరిన వారల బలికష్టముల కోర్చి బడసినారు బడయకున్న ప్రాణములు గోలు పోయినారు. నేనును వారి మార్గమే యనుసరించెదను. (విచారించి) ఒక మనుష్యుడు కాలిపోవు చున్నప్పుడు కట్టెలలో నున్న కీటకము లెన్ని యాతనితో సహగమనము చేయుటలేదు. అవి యన్నియు నాతిని భార్యలేనా? నేనును అలాగునచే?

పురోహితుడు—(ప్రవేశించి) అమ్మా! సంభాషణము సిద్ధమయినది. ఇక కొంచెపు పుటయే తరువాయి. (పరులతో) ఈమె బహుధైర్యముతో నున్నది. దుఃఖమున్నది కాని సామాన్య భార్యల దుఃఖమువలె గాన్పించుటలేదు. నేనెందఱినో మగనితో చచ్చిన వారల జూచినాను కాని యిట్టి స్థితిలో యింతధైర్యముగా మనస్సుగ ప్రకృతిదయము నిచ్చిన కాంతను చూడలేదు. సతినంపు వారలుమాత్రము శోకము దాగబట్టుకొని యెదవరుగాని వారలు లోక వ్యవహారములలో జోక్యము పుచ్చుకొనరు. ఈ లెక్క జూచిన సహగమనపు లెక్కవలెనే యున్నది.

తులసీబాయి—నేనును సిద్ధముగానున్నాను.

పురోహితుడు—సహగమనమునకేనా!

తులసీబాయి—మరణమునకే.

పురోహితుడు—(ఆశ్చర్యముతో) అమ్మా! మాకెవ్వరింత చికితుల కేసితిని? ఇంద దాని నిబ్బరముగల వారలింకను లేకపోతేరు.

తులసీబాయి—అవని తలచిన చేయందాలని పడియుతేను.

(అందరు నిష్క్రమింతురు)

తృతీయ ప్రదేశము ప్రేతభూమి

(తులసీబాయి, పురోహితుడు మతికొందరు బంధువులు ప్రవేశింతురు. ప్రేతము చితిపైనుంచి కట్టెల నిడియుందురు)

పురోహితుడు—అమ్మా? తులసీబాయి! నియమమును వలదుకొమ్ము. అంతలోనే నిక్కడజరగు వింతను నెఱవేర్చెద.

తులసీబాయి—హా! దీనబంధూ! ఆర్తత్రాణపరాయణా!

ఓ సర్వదేవాళికి ♦ సంసారభుంజన
ప్రాణముపై ప్రేమ ♦ బాయకుండు
అంబుష్టాదుల మర్త్య ♦ లగుటచే వారికి
ప్రాణంబు మానంబు ♦ పరమహార్ధ
మౌవంటిలోపల ♦ ప్రాణంబుకంటెను
మానంబుపై మిక్కి ♦ మానమెచ్చు
కావున మానర ♦ క్షణకయి మనుజులు
ప్రాణముల్విడుదురు ♦ పసుభయదుదు
మానముల్ కలయుదు బ్రతుకుదు ♦ ప్రాణమూలను
కాని ప్రాణముపైచే ♦ గలిగి గాదు
గాన ప్రాణా ♦ ల్మసమునిచ్చి ♦ మానముద్ధ
రించు కొనుటకై నాయుద్ది ♦ దీనజనుల

(అంతటిలో నిశ్చలపడి పరుగునను, గుఱ్ఱముపై అబ్బాస్‌ఖాన్ ప్రవేశించును)

అబ్బాస్‌ఖాన్—ఇదేమి! ఇచ్చట నేమిజేయుచున్నారు

పురోహితుడు—సహగమనము జరుగుచున్నది.

అబ్బాస్‌ఖాన్—బలవంతముగా నముపడుచు సతీచర్య నాపివేయవలయునని అక్బరు చక్రవర్తిగారి యాజ్ఞ. ఇదిగో!

పురోహితుడు—ఇందు మాబలవంత మేమియును లేదు. ఆమె యిచ్ఛా పూర్వకముగనే యీచర్య జరుగుచున్నది. కావలసిన విచారింప వచ్చును.

తులసీబాయి—[ప్రశ్నింపక ముందే] స్వామీ! ఆర్తత్రాణపరాయణా! నీవే యీ రూపమున రెండుసారులు నా ప్రాణముల రక్షించినావు. మరణమున కేలయు తెగించును? ప్రాణములపయి నెవనికి ప్రేమయుండదు?

అబ్బాస్‌ఖాన్—సరి. తెలిసినది. రమ్ము నా గుఱ్ఱముపై నెక్కుము. నీకుతగిన రక్షణము గలుగ జేసెదను.

తులసీబాయి—[గుఱ్ఱముపై నెక్కును]

పురోహితుడు—(క్రోధముతో) ఓసీ! దుష్టురాలా! ఇంతదాక యున్న శ్రీరంగ నితులు బలికితవే. ఇప్పుడవియన్ని యొందుబోయె. సహగమనము చేయ నెంచినచ్చి యింత పాపిష్టి కార్యమునకు పాలు బడితివే?

తులసీబాయి—ధర్మము నేరుట మీరు జేయు పాపములకంటె యిది యెంతయో యుత్కృష్ట కార్యము.

పురోహితుడు—[రోషముతో] మహా పురుషులారా! కుల కళంకిని యగు నీ యధమురాలు తాను చెడుటయే గాక కులమును దూషించు చున్నది. ఇట్టిదాని నాలుక ధాగినను పాపము రాదు. చూచెదరేమి. మీకు కులాభిమానము లేదా?

[కొందఱు రాజపుత్రులు అబ్బాస్‌ఖానుపయిబడి యెదరు. అబ్బాస్‌ఖాన్ ఇరువుర జంపి గుఱ్ఱము నుఱుకించుకొని పోవును.]

తురీయ ప్రదేశము అరణ్యము

[ఒక గుఱ్ఱముపయి నధిష్ఠించి అబ్బాస్‌ఖాన్, తులసిబాయి ప్రవేశింతురు.]

అబ్బాస్‌ఖాన్—కాంతా! నీ ప్రాణముల గాపాడుట నా విధి గావున నిర్వర్తించితిని. ఇకనేమి?

తులసీబాయి—సమస్తము తెలసినవారలు మీరే తీర్మానింపుడు.

అబ్బాస్‌ఖాన్—నీవుహాపన ఎరిగి, నేను యవనుడను. సంధర్భానుసారముగా మన మొకే గుఱ్ఱముపై నెక్కుట తప్పినది కాదు. అంతమాత్రముచే నీవు కలుషితవు కావు. నేనును కలుషితుడను గాను. కాని హిందూ ప్రజ యట్లొప్పుకొని రొదుసెనే? ఇపుడు నిన్ను హిందువుల లోనికి గొనిపోయి విడుచుటయును తులసీని కోఱ్ఱు గుచ్చినట్లగును.

తులసీబాయి—ఔను

అబ్బాస్‌ఖాన్—సర్వ మతములను సమముగా ప్రేమించుట, సమముగా పోషించుట సార్వభౌముని పరమ ధర్మము. ఆ సామ్రాజ్య సేవా ప్రవృత్తి గలవాడను గావున నాయెడ సమస్త జనుల కులమర్యాదలు వారివారి సమయము (మతము) ననుసరించి పాలించుట విధియై యున్నది. నిన్ను నేను పెండ్లాడుట భాగ్యమే యున్నది. కాని నిమ్మలముల సతి పతివ్రత్యము గలుగును. అనగా అన్యమతజులు నేను పెండ్లాడను. కుచ్చు భోగమునకై యితరుల బలాత్కారమున నన్యమతమునందు ప్రవేశ పెట్టను.

తులసీబాయి—(సంతోషముతో) అతడే యుత్తమ ధర్మము. వివాహము కాయికముగా జేసికొనుటకన్న మానసికముగా జేసికొనుటయే మహానందము. మీ దయాస్వరూప విగ్రహము నాకన్నుల కెప్పుడు గోచరించెనో యాక్షణమే నాయాత్మ మీ పాదముల కడ సమర్పించితిని. దాని నితరులపై బఱప జాలను. అట్లని ధర్మచ్యుతి నొనరింపజాలను. మీరు పతియగుట నిశ్చయము. నేను పత్నియగుట నిశ్చయము. కావున మీ నామస్మరణ జేయుచు యావజ్జీవ మీ తీరుననే గడపెదను.

అబ్బాస్‌ఖాన్—సెబాస్! మంచి దారిలో బడితివి! నేనింక యవివాహితుడను. నీ సోయగము జూచిన నాడే నాయాత్మ నీయందు లగ్నమైనది. పరధర్మ నిష్ఠగాంచిన తోడనే నాధర్మ చింత యుద్దీప్తమై నీయాత్మతో నాయాత్మ లీనమయినది. మనయీ యపూర్వ మానసిక వివాహమున కీ తరువులతాగుల్మములే సాక్షులు. ఈశ్వరుడే ఖాజీ! త్యాగమే పణము. నేనింక వివాహమాడక దేశహితైక చింతతో నాశేష జీవితము గడపెదను. మన నిష్కల్మష జీవితములు దేశమున కాదర్శప్రాయములై యుండుగాక!

తులసీబాయి—తథాస్తు. (నిష్క్రమింతురు)

సంపూర్ణము.

మద్రాసు కాంగ్రెసు


రాబోవు డిసంబరులో మద్రాసునందు సమావేశము కానున్న కాంగ్రెస్సుమహాసభకు ప్రతినిధులు (డెలిగేట్లు) గా వెళ్లగోరువారు వెంటనే ఒక్కొకరు పదిరూపాయలు చొప్పున మాకుచెల్లించి పేరుబడ్డ కావలసి యుండును. ఇట్టివారు ౧౧ అక్టోబరు (అవ్వల్ అబాను) లోగా చెల్లించి పేరుబడ్డ కానివారలు తరువాత వారు డెలిగేట్లుగా ఎన్నుకొనబడుటకు వీలుండదు. కనుక ఈ విషయమును గమనింతురు గాక.

అంబా: రామచంద్రనాయక్

సెక్రెటరీ హైదరాబాదు

నిజాంరాష్ట్ర జనకేంద్ర సంఘము

నేత్రశోధనములు.



మన సహాయము నొకపటి [illegible] ఈ సంగతి ప్రాశస్త్యమైన [illegible] : అట్టివ్యాధి [illegible] రోగ నివారణమై దోష నివారణమై [illegible] తప్పక [illegible] విశదమే గదా.

అది [illegible] భూతమో [illegible] ! [illegible] కన్నుల [illegible] రోగము [illegible] అత్యవసర [illegible] పోవుట, [illegible] ముందరికు రోగము [illegible] ! ఈ రోగములు [illegible] సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము [illegible] దొరుకును.

నాదల్ నల్లో [illegible] కంపెని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు

"[illegible] కంపెనీ"

[illegible] ప్రసిద్ధి [illegible]

దక్కన్ రాయల్

సినిమా

[illegible]

[illegible] 17 [illegible] నుండి
[illegible] వరకు

"గుణసుందరి"

చూపబడును

ప్రతి [illegible] మొదటి [illegible] యాటయందు
[illegible]

విత్తనములు



మొలకలు

టమాటు

పంటవిధ [illegible] పెనస్, గోబి, [illegible] కాయ, గోబిపుష్పం, [illegible], మొక్కజొన్న, నోలు కోల్, బెండకాయ, బటాని, టమాటు యొక్క ఇతర [illegible], పుష్పవిత్తనములు మరియు [illegible] అమ్మబడును. తోటలు వేయు విధములు [illegible]. [illegible] గూర్చి సలహానిచ్చెదము. వెలలు [illegible] పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్దరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్)
తోటపని నిపుణుడు.
[illegible] హార్టికల్చరల్ ఇన్స్టిట్యూట్,
[illegible] ఆఫీసు సమీపము,
[illegible] జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

పిండిలు

తెలుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ పీఠిక	,,	0-1-0
[illegible] (చిత్రకథలు)	,,	1-0-0

[illegible] వెంకటరమణయ్య,
[illegible] (నిజాం).

వెంటోక్లైను

క్లొరోక్లైను, కాంఫొరోక్లైన్ కన్న మేలైనది.

[illegible] వాయునొప్పులకును, [illegible] నొప్పులకును, కడుపుబ్బులకును, అజీర్ణమునకును, [illegible] ఉపయోగించిన చాల మేలు చేయును. [illegible]

అన్ని షాపులలో లభించును. [illegible]

[illegible] అండ్ కో
హైదరాబాదు.

[illegible]:—
[illegible] అండ్ కో
కెమిస్టులు, సికింద్రాబాదు.

[illegible] కబురులియ్యబడును

మా వద్ద [illegible] కాగితములపై ముద్రించిన [illegible] సిద్ధముగా నున్నవి. [illegible] పంపబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
[illegible], హైదరాబాదు (దక్కన్)

వెలువడినది!   వెలువడినది!!

ఆధునిక పాకశాస్త్రము

[illegible] వైద్యశాస్త్రము ననుసరించి [illegible] అభిప్రాయములనొసగి వ్రాయబడినది. [illegible] విభాగములో శరీరనిర్మాణాదికములు, [illegible] గుణములు, [illegible] వానిని [illegible], [illegible] భాగములో [illegible], నానాదేశముల [illegible] కొత్తగాను [illegible]. [illegible] స్త్రీపురుషులకు బాలబాలికల కందరకు [illegible] 300 [illegible] పుటలు. [illegible] ప్రతి 3-4-0, [illegible] 3-0-0


[illegible]:—[illegible] ముద్రణాలయము,
[illegible]గొండ (నిజాం)

[illegible]ప్రభుత్వ వాహనములు [illegible]

[illegible] బండ్లు [illegible] కేపుటౌనందును, [illegible] ఆస్ట్రేలియా [illegible] ప్రభుత్వ శాఖలును, [illegible] వాడెదరని చెప్పిన తక్కువ కాదు.

బలిష్ఠమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని మీకే తెలియగలదు. అందువలన ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయమునకే వచ్చినవియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa, and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

[illegible]
[illegible]

కె.శ్రీ. గారి:— మోటర్ స్ట్రక్చర్. టెలిఫోను(నెం. ౨౧౮

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక
తాళ్ళబజారు హైదరాబాదు, దక్కన్
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press, [illegible] Hyderabad-Dn.